TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 106 పేజీలు 5 వెల-2/- MANAMAHATINEWS.COM




## నీట్-యూజీ2026 రద్దు...

# మోడీ సర్కార్ ఫెయిల్

- మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్
- ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు
- కేంద్రం తీరుపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆగ్రహం



మిగతాద్ది 2 లో

**హైదరాబాద్,మే14 :** నీట్-యూజీ2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వఏకపక్షరద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గతపదేండ్లుగాప్రధాని మోడీ హయాంలో93పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహంవ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు.




## చివరిగింజ వరకు

# కొంటాం

- రూతులకు మంత్రి ఉత్తమ్ హామీ
- పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన

**ఖమ్మం,మే14 :** రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారింస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.



## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

- వారం రోజులకు వాయిదా వేసిన కోర్టు
- బెయిల్‌పై నేడు తీర్పు ఇవ్వనున్న హైకోర్టు

**హైదరాబాద్,మే14 :** బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిషటన్‌పై విచారణనను హైకోర్టు వెకేషన్ బెంచ్ వారం రోజులకు వాయిదా వేసింది. నిందితుడు బండి సాయి భగీరథ్ తరపు న్యాయవాది హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. హైకోర్టు విచారణ వారం రోజులు వాయిదా వేసింది. భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు, మధ్యంతర బెయిల్ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం సుదీర్ఘ విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, మధ్యంతర బెయిల్‌పై నిర్ణయాన్ని శుక్రవారానికి వాయిదా వేయగా, ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వారం రోజుల పాటు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కీలక అంశాలను లేవనెత్తారు. కరీంనగర్‌లో బాధితురాలిపై తప్పుడు కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపారు.

2 లో



## చదువుతోనే సమాజంలో మార్పు: - మంత్రి జూపల్లి కృష్ణారావు



**వనపర్తి పట్టణం:** చదువుతోనే సమాజంలో మార్పు వస్తుందని, ప్రతి ఇల్లు ఓ గ్రంథాలయం కావాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

2లో..

## ధాన్యం సేకరణలో ఇన్ని ఇబ్బందులా

- » గతంలో లేని సమస్యలు ఇప్పుడే ఎందుకు
- » ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి కొప్పుల

**పెద్దపల్లి,మే14 :** కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత పాలన వల్ల రాష్ట్రంలోని రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.



## స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు బుట్టదాఖలు

- » రైతులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం
- » జొన్న, మక్కలను రాష్ట్ర ప్రభుత్వమే కొంటోంది
- » వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం,మే14 :** స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను కేందప్రభుత్వం బుట్టదాఖలు చేసిందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం రైతులను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. దళారుల దయాదాక్షిణ్యాలపై రైతులు ఆధారపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కోసం మొక్కజొన్న, జొన్నలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. కొనుగోళ్లతో రాష్ట్రంపై రూ.4 వేల కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం మంత్రి తుమ్మలకు పామాయిల్ రైతులు ఆత్మీయ సత్కరం చేశారు. మంత్రిగా నలభై సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా తుమ్మలను సత్కరించారు. అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో మంత్రి తుమ్మల ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పది ఉమ్మడి జిల్లాల పామాయిల్ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. పెరిగిన సాగు వ్యయాలకు ఎంఎస్‌పి సరిపోవని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. వరి ఎంఎస్‌పిని కేవలం 72శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెంచిందని దుయ్యబట్టారు. మొక్కజొన్న పైనా మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. 10శాతం పెంపుతో రైతులకు న్యాయం జరగదని తెలిపారు. మద్దతు ధరలు కనీసం 30 నుంచి 40 శాతం

2లో..

## అత్యుత్తమ మార్కులు సాధించిన బిసి విద్యార్థులు



» ప్రతిభా పురస్కారాలు అందచేసిన మంత్రులు

**హైదరాబాద్,మే14 :** బంజారాహిల్స్ కొమురంభీం భవన్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ గురుకులాలు సంక్షేమ హాస్టళ్లలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరిలు వీటిని అందించారు.
కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు , బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ బి. వెంకటేశ్వర్లు, రాజ్య సభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి , ఎంజేపి సెక్రటరీ సైదులు, బీసీ కమిషన్ సభ్యులు,బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి మాట్లాడుతూ.. విద్య వినయాన్ని ఇస్తుంది, వినయం వ్యక్తిని గొప్పవాడిని చేస్తుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు.

2లో..

## కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

» కీలక అంశాలపై ఇరు నేతల చర్చలు



**హైదరాబాద్,మే14 :** మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు.
ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు.

2లో..




## ఢిల్లీ మద్యం కేసు

- సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం
- తీవ్రంగా పరిగణిచిన ఢిల్లీ హైకోర్టు

**హైదరాబాద్,మే14 :** ఢిల్లీ మద్యం విధానం కేసుకు సంబంధించి న్యాయవ్యవస్థపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. న్యాయమూర్తులను, కోర్టు విచారణలను కించపరిచేలా వ్యవహరిస్తున్నారంటూ ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) అధినేత అరవింద్ కేజీవ్రాల్ సహా పలువురు ఆప్ నేతలపై కోర్టు ధిక్కార చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు జస్టిస్ స్వర్ణకాంత శర్మ గురువారం కీలక ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయపరమైన అంశాలను కోర్టులో ఎదుర్కోవాల్సింది

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు బుట్టదాఖలు

మొదటి పేజీ తరువాయి

వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఎంఎస్పి ప్రకటించడం కాదని.. కొనుగోలు చేయడమే ముఖ్యమని తెలిపారు. ప్రతి పంటలో 75శాతం దిగుబడిని కేంద్రం కొనాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న, జొన్నలను ఖాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.పత్తి, వేరుశనగ, సోయాబీన్ ఓ÷ూఖలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం పెంచే సంకల్పం కేంద్రానికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పామాయిల్ సాగుకు దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు చేతుల మీదుగా శ్రీకారం చుట్టామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో పామాయిల్ సాగు విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చానని ప్రస్తావించారు. అకాల వర్షాలతో ధాన్యం, మొక్కజొన్న రైతులు కష్టాలు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఆ సమస్యలు చూసిన వారు పామాయిల్ సాగు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల వల్లే తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతోందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేంద్రం సహకరించకున్నా మద్దతు ధరకు పంటలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతాంగం కోసం ఏడాదిలోనే లక్ష కోట్ల రూపాయలకుపైగా ఖర్చు పెట్టామని తెలిపారు. ఆదివాసీ బిడ్డలకు ఉద్యోగాలు దక్కేలా చంద్రబాబు జీఓ నంబర్ -3 తీసుకువచ్చారని ప్రస్తావించారు. నలభై ఏళ్ల క్రితం రైతాంగం కష్టాలు ఈ తరం వారికి లేవని చెప్పుకొచ్చారు. మారిన కాలానుగుణంగా అన్నదాతలు ప్రకృతి వైపరీత్యాలు, కోతుల బెడద, చీడ పీడలు లేకుండా పామాయిల్ సాగు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎందరో పోటీ పడ్డా ఎన్టీఆర్ వ్యవసాయ కళాశాల అశ్వారావుపేటకే ఇచ్చారని ప్రస్తావించారు. హార్టికల్చర్ హబ్‌గా అశ్వారావుపేట ఉందని వ్యాఖ్యానించారు. వ్యవసాయ కళాశాలకు తోడు ఉద్యాన కళాశాల అశ్వారావుపేట కు మణిహారమని ఉద్ఘాటించారు. చంద్రబాబు హెలికాప్టర్ నుంచి చూసి అశ్వారావుపేట పచ్చదనంపై ఆశ్చర్య పోయారని తెలిపారు. యుద్ధాలు జియో పాలిటిక్స్ వల్ల యూరియా సరఫరాలో కేంద్రం అనుకున్న స్థాయిలో సరఫరా చేయలేదని అన్నారు. ప్రతి ఏటా మన దేశంలో లక్ష కోట్ల రూపాయలు పామాయిల్ దిగుమతి అవుతోందని వివరించారు. పామాయిల్ ఇంపోర్ట్ ట్యాక్స్ పెంచితే మన రైతాంగానికి మద్దతు ధర పెరుగుతుందని మంత్రి తుమ్మల అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణకు పామాయిల్ సాగు వరంగా మారుతుందని చెప్పుకొచ్చారు. లక్షలాది రైతుల తలరాత మారేలా పామాయిల్ సాగు విస్తరణ చేసే అవకాశం భగవంతుడు తనకు ఇచ్చారని తెలిపారు. ఎన్ని పదవులు చేశామని కాదని.. ముందు తరాలకు మేలు చేసేలా తన రాజకీయ ప్రస్థానం ఉంటుందని ఉద్ఘాటించారు. మంత్రిగా నలభై ఏళ్ల ప్రస్థానంలో భద్రాద్రి శ్రీ రాముడు దయవల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి చేసే భాగ్యం దక్కిందని చెప్పుకొచ్చారు. తన చివరి శ్వాస వరకు ప్రజాసేవలో ఉంటానని స్పష్టం చేశారు. తన రాజకీయ ప్రస్థానంలో తనకు సహకరించిన ముఖ్యమంత్రులు, అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

# ఢిల్లీ మద్యం కేసు

మొదటి పేజీ తరువాయి

పోయి, వాటిని సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లి.. న్యాయవ్యవస్థపై వ్యతిరేకతను పెంచేలా ప్రచారం చేస్తున్నారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తనపై, న్యాయస్థానంపై అత్యంత హేయమైన, కోర్టు ధిక్కారపూరితమైన అంశాలను ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్నారని జస్టిస్ స్వర్ణకాంత శర్మ పేర్కొన్నారు. కేజ్రీవాల్ ఈ న్యాయ వివాదాన్ని ఓ బహిరంగ ప్రచారంగా మార్చేశారన్న ఆమె.. ఇది న్యాయ పక్రియను అగౌరవపరచడమేనని అభిప్రాయపడ్డారు. గతంలో తాను ఒక కళాశాల కార్యక్రమంలో ప్రసంగించిన ఓ వీడియోను ప్రస్తుత కేసుకు ముడిపెడుతూ, అసందర్భంగా సోషల్ మీడియాలో వైరల్ చేయడాన్ని న్యాయమూర్తి తప్పుపట్టారు. ఇలాంటి చర్యలు ప్రజల్లో న్యాయవ్యవస్థ పట్ల తప్పుడు అభిప్రాయాన్ని కలిగిస్తాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దిగజార్చేలా సాగుతున్న ఈ దుష్ప్రచారాన్ని ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు కేజ్రీవాల్‌తో పాటు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, పార్టీ నేతలు వినయ్ మిశ్రా, సౌరభ్ భరద్వాజ్‌లకు కూడా కోర్టు ధిక్కార నోటీసులు జారీ అయ్యాయి. న్యాయవ్యవస్థపై బురదజల్లేలా వ్యవహరించినందుకు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది న్యాయస్థానం. రాజకీయ పోరాటాలు ప్రజాక్షేత్రంలో జరగాలని, కానీ న్యాయస్థానాల తీర్పులను, న్యాయమూర్తుల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సామాజిక మాధ్యమాలను వాడుకోవడం ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుందని ఈ సందర్భంగా కోర్టు హెచ్చరించింది.

కాగా.. మద్యం పాలసీ కేసులో ఇప్పటికే రాజకీయ ప్రకంపనలు కొనసాగుతుండగా, తాజాగా హైకోర్టు తీసుకున్న ఈ ధిక్కార చర్యల నిర్ణయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

# నీట్-యూజీ2026 రద్దు... మోడీ సర్కార్ ఫెయిల్

మొదటి పేజీ తరువాయి

తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమపిల్లలనునీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీగల్లంతవడంబాధాకరమన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డికేడ్' శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలుజరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజిరద్దుఅయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్రద్దునేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దనిభరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

# అత్యుత్తమ మార్కులు సాధించిన బిసి విద్యార్థులు

మొదటి పేజీ తరువాయి

విద్య ప్రపంచాన్ని మార్చడమే కాకుండా, బానిసత్వం నుంచి బయటకు తీసుకు వస్తుందని నెల్సన్ మండేలా, మహాత్మా జ్యోతిరావు పూలే లు చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణ రైజింగ్ లో ప్రతి విద్యార్థి భాగం కావాలి.

విద్య ఎవరి సొత్తు కాదు, సరస్వతీ దేవికి రంగు, రూపు తేడా ఉండదు. విద్యపై మనం చూపే ఏకాగ్రతే మనల్ని ముందుకు నడిపిస్తుంది. గురుకులాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నాం కనుక 100శాతం ఉత్తీర్ణత సాధించాలి.అన్ని రంగాల్లో బీసీలు ముందుండాలి. 100 సంవత్సరాలుగా చేయని కులగణన ను ప్రజా ప్రభుత్వం చేసింది. విద్యలో ఒత్తిడి ఉండొద్దని 25 వేల మంది టీచర్లకు బదిలీలు, ప్రమోషన్లు ఇచ్చాం అవకాశాన్ని సృష్టించుకున్నవాళ్లే సమర్థులు అవుతారు. రాజకీయాలు అనగానే ఒక ధోరణి ని విడనాడాలి.

భవిష్యత్ లో అసెంబ్లీ, పార్లమెంటుకు ఎన్నికై చట్టాలు చేయాలి. రాజకీయ నాయకులు చేసే చట్టాలు దేశ భవిష్యత్తును మారుస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగం విప్లవాత్మకంగా మార్పులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు.ప్రజా ప్రభుత్వం విద్యార్థుల కోసం ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించి, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి శ్రీహరి వివరించారు.

# చదువుతోనే సమాజంలో మార్పు: - మంత్రి జూపల్లి కృష్ణారావు

మొదటి పేజీ తరువాయి

గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంపై నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తు భవనాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్, కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మంత్రి ప్రారంభించారు. సాంస్కృతిక శాఖ ద్వారా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పుస్తక కేంద్రం ఏర్పాటు చేసి రూ.10 లక్షల విలువైన పుస్తకాలు కొనుగోలు చేస్తానని మంత్రి జూపల్లి తెలిపారు. నాయకులకు, అధికారులకు శాలువాలు, బొకేలకు బదులుగా పుస్తకాలను బహుమతిగా ఇస్తామన్నారు. వనపర్తి గ్రంథాలయ అభివృద్ధికి రూ.కోటి మంజూరు చేస్తానన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఛైర్మన్ గోవర్ధన్ సాగర్, పుర ఛైర్‌పర్సన్ మాధవి, మార్కెట్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మరోమారు భారీగా డ్రగ్స్ పట్టివేత

## డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరి పట్టివేత

నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. సూరారం– కొంపల్లి హైటెన్షన్ రోడ్‌లో డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ అధికారులు అరెస్ట్ చేశారు. ఇన్నోవా కారులో డ్రగ్స్ తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో కారు ఆపిన అధికారులు.. తనిఖీలు చేపట్టగా డ్రగ్స్ బయటపడింది. నిందితులు నుంచి మూడు గ్రాములు ఎండీఎంఏ, 36 గ్రాముల ఓజీ కుష్, 7 గ్రాముల చరస్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.2.58 లక్షలు ఉంటుందని అంచనా.

బడా బాబుల పిల్లలే టా÷-గ్గ÷ట్‌గా డ్రగ్స్ అమ్మకాలు జరిపి.. నిందితులు భారీగా సొమ్ము చేసుకుంటు న్నట్లు ఎస్టీఎఫ్‌బీ అధికారులు తెలిపారు. డ్రగ్స్‌ను బెంగళూరు నుంచి కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్స్‌తో పాటు కారును సీజ్ చేశారు. డ్రగ్స్‌ను ఎవరి వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారు, ఎప్పటి నుంచి ఈ దందా నడిపిస్తున్నారనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుల వెనక పెద్ద ముఠా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# ఢిల్లీలో మరో నిర్భయ ఘటన

**- వివాహితపై డ్రైవర్, కండక్టర్ అత్యాచారం**

రాజధాని ఢిల్లీ మరోమారు నిర్భయ లాంటి ఘటన చోటుచేసుకుంది. తాజాగా షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. బస్సు డ్రైవర్, కండక్టర్ తనపై అత్యాచారం చేశారని ఒక వివాహిత ఆరోపించారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. నగరంలోని రాణీబాగ్ ప్రాంతంలో సోమవారం రాత్రి ఈ దారుణం జరిగింది. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం, ఆమె మంగోల్‌పురిలోని ఒక ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. పీతమ్‌పురాలో నివస్తున్నారు. ఆమెకు ముగ్గురు పిల్లలు. కాగా, సోమవారం రాత్రి విధులు ముగించుకున్న ఆమె తిరిగివస్తుండగా సరస్వతీ విహార్ వద్ద ఒక స్లీపర్ బస్సు వచ్చి ఆగింది. బస్సు డోర్ వద్ద నిలబడి ఉన్న వ్యక్తి మొదట బాధితురాలిని టైమ్ అడిగి ఆ తరువాత బలవంతంగా బస్సులోకి ఎక్కించాడు. ఆ తరువాత బస్సును నాంగ్లోయి ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడి నిందితులు అఘాయిత్యానికి ఒడిగట్టారు. బాధితురాలికి వైద్య పరీక్షల అనంతరం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. కేసుపై దర్యాప్తు ప్రారంభించారు.

# గార్జేజీ స్టేషన్‌లో జెసిబి వాహనాలు

**- కొత్త వాహనాలను ప్రారంభించిన ఎంపి**

విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో 5 జేసీబీ వాహనాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్(వీఎంసీ) ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. సెంట్రల్ నియోజకవర్గంలో గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో జేసీబీ వాహనాల ప్రారంభం ఆనందదాయకమని అన్నారు. గతంలో ఈ ప్రాంత వాసులు అనేక సమస్యలతో ఇబ్బంది పడేవారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే బోండా ఉమా.. నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి కారణం ఎమ్మెల్యే ఉమా అనడంలో అతిశయోక్తి లేదన్నారు. డ్రైనేజ్‌లు, రోడ్లను సుందరీకరణగా తీర్చిదిద్దామన్నారు. గత ప్రభుత్వంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో చిన్న పనులు కూడా జరగలేదని విమర్శించారు. గ్రేటర్ విజయవాడ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

# పీఎంజే జ్యువెలరీ షాపు దోపిడీ కేసు

## కేసును ఛేదించిన కరీంనగర్ పోలీసులు

- **సుబోధ్ గ్యాంగ్ పనిగా గుర్తించి అరెస్ట్**
- **మీడియా ముందుకు ముగ్గురు దోపిడీ దొంగలు**
- **రెక్కీ నిర్వహించి దోపిడీకి పాల్పడ్డట్లు ఎస్పీ వివరణ**

కరీంనగర్ పట్టణంలోని పీఎంజే జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపి.. నగలు దోపిడీకి పాల్పడింది సుభోద్ సింగ్ గ్యాంగ్ అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జరిగాసింగ్ అని చెప్పారు. గురువారం కరీంనగర్‌లో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ గౌస్ ఆలం విలేకర్లతో మాట్లాడుతూ ఈ దోపిడీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. మొత్తం 161.4 తులాల బంగారు ఆభరణాలను ఈ గ్యాంగ్ దొంగతనం చేసిందని వివరించారు. మొత్తం వీటి విలువ రూ. 82 లక్షలు ఉంటుందన్నారు. బిహార్‌కు చెందిన సుభోద్ గ్యాంగ్‌కి.. గోల్డెన్ తీఫ్‌గా పేరుందని గుర్తు చేశారు. పీఎంజే జ్యువెలరీ షాపులో ముందుగా రెక్కీ నిర్వహించి.. అనంతరం ఈ దోపిడీని ఈ గ్యాంగ్ చేసిందన్నారు. జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లోని మెహతాబ్ వద్ద ఈ ముఠా సెల్ ఫోన్, సిమ్స్ కొనుగోలు చేసినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. ఖమ్మం, సిద్ధిపేట, పెద్దపల్లి, కరీంనగర్‌లలో బంగారు షాపులపై ఈ గ్యాంగ్ రెక్కీ నిర్వహించిందని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జాగీరా సింగ్ సహా ప్రద్యుమన్, మెహతాబ్ ఖాన్‌లను అరెస్ట్ చేశామని సీపీ తెలిపారు. వీరు నకిలీ ఆధార్, నకిలీ బైక్ నెంబర్లు, నకిలీ పేర్లతో తిరుగుతూ ఈ దోపిడీలకు పాల్పడతారని సీపీ గౌస్ ఆలం వివరించారు. రెండు నెలల ముందు ఈ గ్యాంగ్ తెలంగాణకు వచ్చిందని సీపీ గౌస్ ఆలం వివరించారు. ముగ్గురు నిందితులను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మీడియాకు చూపించారు. నిందితులను 12 రోజుల పాటు దోపిడీ దొంగల కేసులో పోలీసులు ఆపరేషన్ నిర్వహించారు. బంగారం దోపిడీ కేసులో సుబోధ్ సింగ్ ప్రధాన నిందితుడు అని పోలీసులు తెలిపారు. దోపిడీ తర్వాత రైలు, బస్సు ద్వారా తప్పించుకునేందకు ప్రయత్నించారు. దోపిడీకి రెండు నెలల క్రితమే రెక్కీ నిర్వహించారని పేర్కొన్నారు. ఈ గ్యాంగ్‌పై పలు రాష్ట్రాల్లో కేసులు ఉన్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్ ఝార్ఖండ్ రాష్టాల్లో సుబోధ్ సింగ్ ముఠా చోరీలకు పాల్పడిందన్నారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులను సీపీ అభినందించారు. పిస్టల్స్‌తో వచ్చిన ఐదుగురు దొంగలు.. సిబ్బందిపై కాల్పులు జరిపి సుమారు కిలోన్నరకుపైగా బంగారం ఎత్తుకెళ్లారు. దొంగలు జరిపిన కాల్పుల్లో షాపు సేల్స్ మేనేజర్ ముస్తాక్ అలీతో పాటు సిబ్బంది కమల్, మధుకర్, సెక్యూరిటీ గార్డు రాజేశ్ తీవ్రంగా గాయపడ్డారు. షాపులోకి ఎంటరైన ఐదు నిమిషాల్లోనే పని ముగించుకున్న దొంగలు.. బయటికి పరుగెత్తి పల్సర్, అపాచీ బైక్‌లపై పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు పది నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన సిబ్బందిని ఆస్పత్రికి తరలించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఎంపీ బండి సంజయ్ ఆఫీస్, జిల్లా జడ్జి ఇంటికి సమీపంలోనే సినీ ఫక్కీలో భారీ చోరీ జరగడంతో తీవ్ర కలకలం రేగింది.

# చెన్నై ఎక్స్‌పెస్‌లో సాంకేతిక లోపం రెండున్న గంటలపాటు నిలిపివేత

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో చెన్నై ఎక్స్‌ప్రెస్ రెండున్నర గంటలు పాటు నిలిచిపోయింది. ఇంజిన్‌లో విద్యుత్ సమస్య తలెత్తడంతో రైలు ఆగిపోయింది. మరమ్మతుల అనంతరం రైలు 9:50 గంటలకు బయలుదేరి వెళ్లింది. ట్రెయిన్ ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అసలే ఎండాకాలం కావడంతో ట్రైన్‌లో ఫ్యాన్లు, ఎసిలు పనిచేయకపోవడంతో నానాయాతన పడ్డారు.

# భార్యతో గొడవ..

## నాటు తుపాకీతో కాల్చుకుని భర్త ఆత్మహత్య

లింగంపేట మండలం మోతె గ్రామంలో దారుణ ఘటన వెలుగు చూసింది. నాటు తుపాకీతో కాల్చుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మోతె గ్రామానికి చెందిన ఇంద్రజిత్ సింగ్‌కి ఓ మహిళతో కొన్నేళ్ల కిందట వివాహం అయ్యింది. కొన్నాళ్లపాటు బాగానే సాగిన వారి కాపురంలో వివాదాలు మొదలయ్యాయి. దీంతో తరచూ గొడవలు పడుతూ ఉండేవారు. గురువారం కూడా వారి మధ్య మళ్లీ వివాదం చెలరేగింది. అయితే, ఈసారి వివాదం మాటలతో ముగిసిపోలేదు. తరచూ గొడవలతో విసిగిపోయిన ఇంద్రజిత్ సింగ్ కఠిన నిర్ణయం తీసుకున్నాడు. తన వద్ద ఉన్న నాటు తుపాకీ తీసుకుని భార్య ముందే కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి ఘటనపై కేసు నమోదు చేశారు. తదుపరి విచారణ కొనసాగుతోందని తెలిపారు.

# ధాన్యం సేకరణలో ఇన్ని ఇబ్బందులా

మొదటి పేజీ తరువాయి

ధాన్యం కొనుగోళ్లలో గతంలో లేని ఇబ్బందులు ఇప్పుడే ఎందుకని ప్రశ్నించారు. పెగడపల్లి మండలం కీచులాటపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో లేని ఇబ్బందులు రేవంత్ పాలనలో ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ యకత్వంలో నీళ్లు, 24 గంటల కరెంట్, పంట పెట్టుబడి, ఎరువులు సకాలంలో అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చాక అంతా ఆగిపోయిందని విమర్శిం చారు. ప్రభుత్వం సక్రమంగా, సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ధాన్యం పంట కళ్లాలోనే కుప్పల, తెప్పలుగా పోసి ఉంటున్నాయని, వర్షాల భయంతో రైతులు అరచేతుల్లో ప్రాణం పెట్టుకుని లారీల కోసం ఎదురుచూపు చూస్తున్నారని తెలిపారు. అంతేగాక బస్తాకు 3.2 కేజీ కటింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గ మంత్రి, కలెక్టర్, కాంగ్రెస్ నాయకులకు రైతుల పట్ల పట్టింపు లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాన్ని అవలంభిస్తున్నదని ఆరోపించారు. ఎన్నికల్లో రైతు డిక్లరేషన్ పేరుతో 36 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆయన గుర్తు చేశారు .

# కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీపై సంతోషం వ్యక్తం చేశారు కేటీఆర్. ఈ భాగస్వామ్యం ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు, సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

మొదటి పేజీ తరువాయి

బాధితురాలి తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో, కరీంనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేశారని వివరించారు. నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో ఈ కేసులో సాక్ష్యాధారాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని పీపీ వాదించారు. అయితే, దీనిపై స్పందించిన హైకోర్టు.. 'ప్రతిసారీ నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడని పదే పదే చెప్పాల్సిన అవసరం లేదు' అని వ్యాఖ్యానించింది. భగీరథ్ తరఫున అడ్వకేట్ కృష్ణకాంత్ తన వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో భగీరథ్‌పై 'పోక్సో' చట్టం వర్తించదని, ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలను కోర్టుకు సమర్పించామని తెలిపారు. యువతి మైనర్ అనే నెపంతో విచారణకు వెళ్లే సమయంలో భగీరథ్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని, అందుకే బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. 'బండి సంజయ్ కుమారుడు కావడంతోనే నిరాధారంగా పోక్సో చట్టాన్ని ప్రయోగించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తూ పొలిటికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. నిందితుడిని సామాన్యుడిలాగే పరిగణించి న్యాయం చేయాలి' అని ఆయన కోరారు. ఇక, తమ వాదనలు వినిపించడానికి సమయం కావాలని బాధితురాలి తరఫు న్యాయవాది కోరడంతో, కోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్‌పై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. కాగా, ముందస్తు బెయిల్ రావడానికి వారం సమయం పట్టేలా ఉండటంతో, ఆ వారం లోపు అరెస్టు కాకుండా ఉండేందుకు బండి భగీరథ్ న్యాయవాది మధ్యంతర బెయిల్ కోరారు. దీనిపై నేడు కోర్టు ఇచ్చే ఆదేశాలు బండి భగీరథ్‌కు కీలకం కానున్నాయి. బండి సాయి భగీరథ్ ఇంటరిమ్ ప్రొటెక్షన్ (మధ్యంతర రక్షణ)పై విచారణను వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు తెలిపింది.బాలికపై లైంగిక దాడి, ఇతర నేరారోపణల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. బండి సాయి భగీరథ్ కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టిన పేట్ బషీరాబాద్ పోలీసులు మంగళవారం కరీంనగర్‌కు వెళ్లి, విచారణ నిమిత్తం భగీరథ్‌ను వెంట తీసుకొని బుధవారం మధ్యాహ్నం 2గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని అతడి మేనమామ వంశీకృష్ణకు నోటీసులు కూడా అందజేశారు. అయితే బుధవారం మధ్యాహ్నం విచారణకు పోలీసులు సిద్ధంగా ఉన్నా నిందితుడు మాత్రం హాజరుకాకుండా దుమ్మాకొట్టాడు. పైగా వ్యక్తిగత కారణాలతో తాను ఈ రోజు విచారణకు హాజరుకాలేక పోతున్నానని, పూర్తి ఆధారాలతో ఈ నెల 15న హాజరై పోలీసులకు సహకరిస్తానని, రెండు రోజుల గడువు ఇవ్వాలంటూ పోలీసులకు పంపిన ఈ-మెయిల్‌లో పేర్కొన్నాడు. ఇప్పుడు హైకోర్టు బెయిల్ పిటిషన్పై విచారణ వాయిదా వేయడంతో 15న విచారణకు హాజరవుతాడా లేదా అన్న అనుమానం ఉంది.

# ప్రభుత్వం రైతులదోపిడిని ఆపాలిధాన్యాన్ని కొనుగోలు చేయాలి

▸రాష్ట్రంలో మహిళల పై జరుగుచున్న అరాచకాల పై స్పందించాలి
▸అగ్రకుల దిశ పై స్పందించినట్లు ఇప్పుడు మహిళా సంక్షేమ శాఖ మంత్రి స్పందించాలి
▸బండి భగీరథ్ ను అరెస్టుచేసి శిక్షించాలి
▸లంబాడీ న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు దేవా నాయక్ డిమాండ్
▸రాష్ట్రం లో రైతు ఎంతో కష్టపడి పండించిన వరి మొక్కజొన్నలు కొనడంలో ప్రభుత్వం విఫలమైందని



దేవా నాయక్ అరోపిస్తున్నారు

అకాల వర్షాలు కురుస్తూ పండించిన పంటలు నీటిపాలు అవుతున్నా ప్రభుత్వం తనకేమీ పట్ట నట్లు గా వ్యవహరించడం బాధాకరం రైతు కన్నీటి గోస తాకి ప్రభుత్వం పోతుందని ఇప్పటికే రైతుకు గిట్టుబాటు ధర లేక హరికోస పడుచుంటే తమాషా చూస్తున్నారు వ్యాపారస్తులు ప్రభుత్వ సంస్థలు రైతు వద్ద క్వింటాలుకు 4నుండి 8కిలోల వరకు తరుగు పేరుతో దోచుకుంటున్నారని ఇది మంత్రికి కనబడుట లేదా వినబడుట లేదా అని దేవా నాయక్ విచారం వ్యక్తం చేశారు ప్రభుత్వం. ఇప్పటికైనా స్పందించి రైతు సమస్యలు పట్టించుకోవాలని తరుగు పేరుతో చేసే దోపిడీని ఆపాలని డిమాండ్ చేశారుప్రతి మంత్రిత్వ శాఖ బాధ్యత గా వ్యవహరించాలని తను అధికారంలో లేనప్పుడు మహిళల కు అవమానం జరిగినప్పుడు పెగిలిన గొంతుక ఇప్పుడు ఎందుకు మూగ బోయిందని కేంద్ర మంత్రి కుమారుడు అంటే మంత్రి కి అంత బయమేందుకని దేవా నాయక్ నిల దీశారు పేదవారికి ఒక న్యాయం కేంద్రమంత్రికి ఒక న్యాయమా ఒక మహిళకు జరిగిన అవమానం పై రాష్ట్ర మంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రభుత్వం పై దుమ్మెత్తి పోస్తున్నారు కదా అయినా ఎందుకు ఒక మహిళగా మంత్రిగా ఎందుకు నోరు మెదపడం లేదని దేవా నాయక్ దుయ్యబట్టారు రైతులు ఏడ్చినా మహిళలు కన్నీళ్లు పెట్టినా వారి గోస తాకి పోవడం ఖాయం అని దేవా నాయక్ హెచ్చరించారు

# మక్తల్ మరియు ఉట్కూర్ మండలాల్లో "హైమాస్ లైట్స్" ప్రారంభించిన బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.

ఆత్మకూరులో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహాప్రతిష్ఠ కార్యక్రమం లో భాగంగా పెద్దమ్మ తల్లి ఆలయానికి వచ్చిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి శ్రీ భువనేశ్వరి పీఠాధిశ్వరులు శ్రీ శ్రీ శ్రీ కమలానంద భారతి స్వామీజీ సమక్షములో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడం జరిగింది.అనంతరం అమరచింత, నర్వ, మక్తల్, మాగనూర్, కృష్ణ మరియు ఉట్కూర్ మండలాల్లో జరిగిన వివిధ శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు.తరువాత మక్తల్ మండలంలోని ఉప్పరపల్లి గ్రామం మరియు ఉట్కూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామాల్లో స్వంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన



ఆకాశదీపాలను (హామాస్ట్ లైట్స్)నారాయణ పెట జిల్లా ప్రధాన కార్యదర్శి గవినోళ్ల బలరాం రెడ్డి మరియు ఆయా మండలాల అధ్యక్షులతో కలిసి ప్రారంభించిన బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూర్ టౌన్ భాజపా మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ ,జిందే జ్యోతి శ్రీనివాసులు కౌన్సిలర్ ,కే ఆనంద్ , టౌన్ అధ్యక్షుడు సురేష్ ,నర్వ, మక్తల్, మాగనూర్,కృష్ణ,ఉట్కూర్ మండల బీజేపీ అధ్యక్షులు అజిత్ రెడ్డి , ప్రతాప్ రెడ్డి ,జయానంద్ రెడ్డి ,నల్లే నర్సప్ప చంద్ర శేఖర్ ,టీ ఏ సి మెంబెర్ నీరజ్ ,కొండాపురం రాము ,శివశంకర్ ,విష్ణువర్ధన్ రెడ్డి ,సత్యనారాయణ ,లక్ష్మీకాంత్ ,నారాయణ ,విజయ్ రామ్ నర్సిమ్మ , యాదిరెడ్డి , సతీష్ ,పెద్దపొర్ల, ముగ్ధమ్మూర్, కొత్తపల్లి, హిందూపుర్,అప్పర్ పల్లి సర్పంచ్ లు, ఉపసర్పంచులు,భూత్ అధ్యక్షులు మరియు బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉప్పర్ పల్లి గ్రామంలో ఘనంగా బడిబాట కార్యక్రమం.

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఉప్పర్ పల్లి గ్రామం.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక (99 రోజులు)లో భాగంగా 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు విద్యావారోత్సవాలు నిర్వహిస్తున్నందున గురువారం.ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఉప్పర్ పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో బడిబాట ర్యాలీ మరియు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మాసన్నోల్ల రవితేజ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రైవేటు కు ధీటుగా




ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యనుఅందిస్తుందని, విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని కూడా అందిస్తుందాన్నారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు మీ మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం లో కూడా బోధించడం జరుగుతుందని, విద్యార్థులకు పుస్తకాలతో పాటు ముట్టు పుస్తకాలు కూడా అందించడం జరుగుతుందని కావున చిన్నారి విద్యార్థినీ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాల్సిందిగా కోరడం జరిగింది. కార్యక్రమంలో గ్రామస్థులు సాయిలు, యువరాజ్, శేఖర్, శ్యామ్,రాజు,నర్సమ్మ,సెక్రెటరీ సాయినాథ్,వి ఏ ఓ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పావని, జగదీష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నిబంధనలకు విరోధముగా బార్

▸క్రికెట్ బెట్టింగ్ ప్రియుల కోసం బిగ్ ఎల్ ఈ డి స్క్రీన్ ఏర్పాటు

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మే.15



తిరువూరు విజయవాడ జగదల్పూర్ జాతీయ రహదారికి ఆనుకుని రూల్స్ కు విరుద్ధంగా వినాయక అయ్యప్ప స్వామి దేవాలయాలు గురుకుల పాఠశాల సమీపంలో బార్ ఏర్పాటు!రాత్రి వేళల్లో సమయం ముగిసినా బార్ నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు.అర్ధరాత్రి తర్వాత బార్ లో మద్యం సేవించిన ఒక వ్యక్తి ద్విచక్ర వాహనం వెళ్తూ కొద్ది కాలం క్రితం మినీ బైపాస్ సాగర్ కాలువలో పడి మృతి చెంది నట్లు ఆరోపణలు లేకపోలేదు!బార్ లో మహిళలచే మద్యం సరఫరా మరియు క్లినిక్ చేపిస్తున్నట్లు ఆరోపణలు!మద్యం మత్తులో మందు బాబులు ఆ మహిళాల పై ఏదైనా చేస్తే కారణంగా ఏదైనా జరగ రానిది జరిగితే బాధ్యులు ఎవరనేది ప్రశ్నార్థకం!బార్ అండ్ రెస్టారెంట్ లో నాణ్యత లేని నాసిరకం ఫుడ్ విక్రయిస్తున్నారని మందు బాబులే ఫిర్యాదులు చేస్తున్నట్లు ఆరోపణలు!బార్ లో ఏం అర్ పి ధరలకు మద్యం విక్రయాలు దీనికి తోడు బార్ వెనుక ఓపెన్ బార్ లో క్రికెట్ బెట్టింగ్ ప్రియుల కోసం బిగ్ ఎల్ ఈ డి స్క్రీన్ ఏర్పాటు!దీంతో మూడు పువ్వులు.ఆరు కాయలుగా సాగుతున్న వ్యాపారం!ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ లు జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు!మద్యం మత్తు ఆపై క్రికెట్ బెట్టింగ్ నేపథ్యంలో బార్ లో పలు మార్లు తీవ్ర ఘర్షణలు జరిగినట్లు ఆరోపణలు లేకపోలేదు !ఎక్సైజ్ పోలీసు శాఖ అధికారులకు తెలిసినా ఇదేం పెద్ద విషయం కాదన్నట్లు చూసి,చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు!బార్ లో మద్యం సేవిస్తూ,క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్న వారి ద్విచక్ర వాహనాలతో నిండి పోతున్న పరిసరాలు!ఇంత జరుగుతున్నా సంభందిత అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్న సామాజిక వేత్తలు, ప్రజాసంఘాలు!ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా బార్ లో జరుగుతున్న అక్రమ వ్యవహారాలకు అడ్డు కట్ట వేయాలని సామాజిక వేత్తలు,ప్రజా సంఘాలు కోరుతున్నారు!

# ఓబులాపూర్ గ్రామంలో.ఘనంగా ఇందిరమ్మ ఇల్లు. ప్రారంభోత్సవం.



మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.

మాగనూరు మండలంలో మంత్రి వాకిటి శ్రీహరి అన్న ఆదేశాలతో ఇంద్రమ్మ ఇండ్లు ప్రారంభంమక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం లో ఓబులాపూర్ గ్రామల లో సర్పంచ్ శ్రీమతి సరోజ ఆంజనేయులు, లింగంపల్లి శ్రీమతి మహాదేవమ్మ, తాళంకేరి బన్నమ్మ ౘ నర్సింలు, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశ చేయడం జరిగింది కార్యక్రమాల్లో లబ్ధిదారులు ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మక్తల్ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ శంకర్ లింగం, మంత్రి వాకిటి శ్రీహరి సోదరుడు వాకిటి శేషగిరి శివరాం రెడ్డి ,వివిధ గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముడుమాలలో ప్రారంభమైన బడిబాట కార్యక్రమం



మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.

కృష్ణ మండలంలోని ముడుమాల గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్. ముడుమాల్ ౘ ఎంపీపీఏస్ ముడుమాల్ పాఠశాలలు బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమం కోరకు అన్నివిధాల సౌకర్యాలు కల్పిస్తున్నందున ఎవరు కూడా ప్రయివేటు వైపు చూడకుండా ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించాలని సూచించారు..ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్.నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి, ప్రదానోపాధ్యాయులు దండు శేఖర్,కుర్మన్న ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, తిమ్మప్ప, భారతి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పూర్వ విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# తిరువూరు కోర్టు నందు రెండవ అదనపు అడిషనల్ కోర్టును ప్రారంభించిన - హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి - చీకటి మానవేంద్రనాథ్ రాయ్





మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మే.15

తిరువూరు కోర్టు హాల్ నందు నూతనముగా నిర్మించిన 2.వ అడిషనల్ కోర్టును ప్రారంభించిన హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి చీకటి మానవేంద్రనాథ్ రాయ్, సీనియర్ న్యాయమూర్తులు బంటు దేవానంద్,వెలుతురు మల్లీ గోపాల కృష్ణారావు,కిరణ్మయి మండవ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టల గోపి,నూజివీడు 15.వ అడిషనల్ జిల్లా న్యాయమూర్తులు డి.సత్యవతి,జీవాణి సబ్జెక్టు కే.శ్రావణి తిరువూరు కోర్టు న్యాయమూర్తులు ఏ.సింధూర కే.సూర్య తేజ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సంక్రాంత్రి జనార్దన్ రావు,పాల్గొన్న భార్ సోసియేషన్ సభ్యులు,న్యాయవాదులు

# ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి పనులకు అధికారుల సహకారం అవసరం : ఈఈ మధుకర్

మన మహతి న్యూస్ భద్రాచలం



ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి విచ్చేసిన గిరిజన శాఖ ఎస్ఈ ఫణి కుమారికి గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ భారత రాజ్యాంగ పుస్తకాన్ని అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన అవాసాలు, గిరిజన విద్యాసంస్థలకు అవసరమైన అభివృద్ధి ప్రతిపాదనలను వివరించారు.విద్యార్థుల సౌకర్యార్థం గిరిజన విద్యాసంస్థల్లో మరమ్మత్తు పనులను జూన్ 10లోపు పూర్తి చేయాలని, శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే తొలగించాలని ఎస్ఈ ఫణి కుమారి సూచించారు. కొత్త ప్రతిపాదనలు ప్రాజెక్ట్ అధికారి ద్వారా ప్రభుత్వానికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఈఈ మధుకర్‌కు ఆదేశించారు.అనంతరం భద్రాచలం డివిజన్ బలోపేతానికి సంబంధించిన ఉద్యోగుల కొరత, ప్రమోషన్లు, రెగ్యులర్ పోస్టుల ప్రతిపాదనలు, ఫీల్డ్ ఇంజనీర్ల కొరత వల్ల పెరుగుతున్న పనిభారం వంటి సమస్యలను ఈఈ మధుకర్ ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ఉద్యోగుల పనితీరు మెరుగుపరచేందుకు ఈ–ఆఫీస్, ఉద్యోగ క్రమశిక్షణ, జవాబుదారీతనం, సాంకేతిక నైపుణ్యాలపై స్వల్పకాలిక శిక్షణ తరగతులను త్వరలో నిర్వహించేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపనున్నట్లు ఈఈ మధుకర్ తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి సన్నద్ధత

- 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు
- మహిళా శక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆదేశంపై స్పందించిన సింగరేణి
- వివిధ క్లిష్టతర బాధ్యతల నిర్వహణపై ఆసక్తి గల మహిళలకు అవకాశాలు
- త్వరలో జారీ అయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకాల్లో మహిళలకు కూడా అవకాశం
- హెవీ మోటార్ వెహికిల్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు

మహిళాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థలో కూడా మహిళా శక్తికి తగు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని ఆదేశించడంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్ల ఆపరేటర్లుగా కొందరు మహిళలకు కంపెనీ అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆదేశంపై సింగరేణి యాజమాన్యం మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు, ఓవర్ బర్డెన్ ను గని క్వారీ నుండి ఉపరితలానికి రవాణా చేయడానికి యాజమాన్యం 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్లను వినియోగిస్తుంది. సింగరేణిలో గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటివరకు కేవలం మగ ఆపరేటర్లు మాత్రమే ఈ భారీ డంపర్ లను నడుపుతూ వస్తున్నారు. ఎందుకంటే ఈ డంపర్లను నడపడం కొంత కష్టంతో పాటు శారీరక దృఢత్వం, డ్రైవింగ్ నైపుణ్యం అవసరమై ఉంటాయి, పైగా మండే ఎండల్లోనూ, భారీ వర్షాలు, తీవ్రమైన చలి పరిస్థితులను తట్టుకొని మూడు షిఫ్టుల్లో కూడా డంపర్లు నడపాల్సి ఉంటుంది. ఇంత కష్టతరమైన పనిని పురుష ఆపరేటర్లు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు.

అయితే సింగరేణి సంస్థలో ఇటీవల మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను కూడా వినియోగించడానికి తగు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల్లో డంపర్ ఆపరేటర్లుగా పని చేయడానికి ఆసక్తి గల మహిళా ఉద్యోగుల నుంచి దరఖాస్తులను కోరింది. మొదట దాదాపు 35 మంది వరకు ముందుకు వచ్చారు. అయితే భారీ డంపర్లను నడపడానికి వారికి అంతకుముందే సాధారణ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు భారీ వాహనాలను నడిపే లైసెన్స్ కూడా అవసరమై ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకున్న యాజమాన్యం సిరిసిల్లలో ఉన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (టైడ్స్)అనే సంస్థ ద్వారా ఆసక్తి గల మహిళలకు కంపెనీ ఖర్చులతో భారీ వాహనాలపై ఉచిత డ్రైవింగ్ శిక్షణను అందించింది. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 13 మంది మహిళా ఉద్యోగులు తాము డంపర్ ఆపరేటర్లుగా పనిచేయటానికి సంసిద్ధంగా ఉన్నామని కంపెనీకి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వీరందరికీ త్వరలో విడుదలయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకల్లో అవకాశం కల్పించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. పురుషులకు మాత్రమే పరిమితమైన కఠినమైన పనుల్లో మహిళలకు సైతం ప్రాధాన్యతనిస్తూ సింగరేణి సంస్థ తొలిసారిగా డంపర్ ఆపరేటర్లుగా మహిళలకు కూడా అవకాశం కల్పించటానికి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది, ఈ విధంగా అనతి కాలంలోనే సింగరేణి సంస్థలో భారీ డంపర్లపై మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కనపడే అవకాశం ఉంది. ఈ సందర్భంగా కొందరు మహిళా ఆపరేటర్లు మాట్లాడుతూ, భారీ డంపర్లను నడపడం శారీరక కష్టం, నైపుణ్యంతో కూడుకున్న పని అని, తాము చేయగలమో లేదో అని కొంత భయపడినప్పటికీ, స్వయంగా డంపర్లు నడుపుతున్నప్పుడు తాము కూడా ఇటువంటి పనులు చేయగమన్న ఆత్మవిశ్వాసం కలగిందన్నారు. నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలతో పాటు రోదసిలోకి వెళ్తున్నారని కనుక గనిలోని డంపర్లను మహిళలు నడపడం అంత కష్టమేమీ కాదని, ఇటువంటి మంచి అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి తాము ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు ఇంధన శాఖామాత్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు ల ఆదేశాల మేరకు సింగరేణిలో మహిళా శక్తికి తగిన అవకాశాలు కల్పిస్తూ వస్తున్నామని, బెల్లంపల్లి ఖైరీగూడ ఓపెన్ కాస్ట్ గనిలో అత్యంత క్లిష్టమైన బ్లాస్టింగ్ విభాగంలో కూడా కేవలం మహిళలను మాత్రమే నియమించగా వారు పురుష ఉద్యోగులతో సమానంగా బ్లాస్టింగ్ ను నిర్వహిస్తున్నారని, అలాగే ఇతర విభాగాల్లో కూడా మహిళలు రాణిస్తున్నారని ఒక అధికారి పేర్కొన్నారు. సంస్థ చరిత్రలో తొలిసారిగా మహిళా రెస్క్యూ జట్టును కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇలాగే ఇకపై కూడా వివిధ క్లిష్టతరమైన ఉద్యోగాలలో ఆసక్తి గల మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

# ములుగు జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ పార్లమెంట్ సభ్యులు ఆచార్య అజ్మీరా సీతారాం నాయక్.



**ములుగు జిల్లా మే 14 న్యూస్**
ములుగు జిల్లాకి నూతనంగా విచ్చేసినటువంటి కలెక్టర్ భోర్కడే హేమంత్ వాసుదేవరావు ని మాజీ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతం అయినటువంటి ములుగు జిల్లాలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాబోయే రోజుల్లో ములుగు జిల్లాని ఉన్నత స్థాయిలో అభివృద్ధి చేయడానికి కలిసి పనిచెయ్యాలని వారు కోరడం జరిగింది. కలెక్టర్ తప్పకుండా ములుగు జిల్లాలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్ చెప్పడం జరిగింది.

# గృహప్రవేశం ఓ అద్భుత ఘట్టం... తెలంగాణ శ్రీనివాస్ నాయక్



**మహబూబాబాద్ జిల్లా 14 న్యూస్**
గుండెగ గ్రామానికి చెందిన బోడ జయేంద్ర కవిత గృహప్రవేశ కార్యక్రమానికి సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత, నర్సంపేట కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్రీనివాస్ నాయక్ హాజరై గృహప్రవేశం ఒక అద్భుత ఘట్టమని... అంతేకాదు ఆ సర్వోన్నతుడి అనుగ్రహం, ఆశీర్వాదం తో ఇంటిని రక్షించడానికి సానుకూల శక్తితో నింపడానికి నిర్వహించే పవిత్రమైన కార్యమని, మూడు కోట్ల దేవతలు మీ గృహంలోకి విచ్చేసే అద్భుతమైన పవిత్ర ముహూర్త కార్యక్రమం అని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ కొని ఆడారు ఈ కార్యక్రమంలో బోడ సుధాకర్ నాయక్, మోహన్ నాయక్, సునీత, మంజుల, బానోతు రవి నాయక్, లచ్చి, రఘు చంద్రశేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# బండి భగీరథ్ కు నేర చరిత్ర ఉంది

- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ .ఎస్ ప్రవీణ్ కుమార్

ఇంతమంది పోరాటం చెయ్యకుంటే పోక్సో కేసు బయటకు రాకపోతుండే అని చట్టానికి వ్యతిరేకంగా బండి భగీరథ్ మామకు పోలీసులు నోటీసులు ఇచ్చార ని బండి భగీరథ్ కు నేర చరిత్ర ఉంది, ఆ విషయం పోలీసులకు తెలుసని అన్నారు తెలంగాణ మహిళ లోకానికి బండి భగీరథ్ తో ప్రమాదం పొంచి ఉంది.బండి భగీరథ్ పై నమోదు అయిన పోక్సో కేసు పై పోలీసులు మీడియా సమావేశం ఎందుకు పెట్టలేద ని బండి భగీరథ్ ను రక్షించాలనే ఆలోచన రేవంత్ రెడ్డికి ఉన్నట్లు కనిపిస్తుందిసీతక్క మీడియా సమావేశం ఏర్పాటు చేసి బండి భగీరథ్ గురించి మహిళ లోకానికి తెలియజేయాలని డిమాండ్ చేశారు బాధితురాలు తల్లి నాతో మాట్లాడి ఆవేదనతో కొన్ని విషయాలు చెప్పుకుంద ని రీతురాజ్ ఝూ అధికారికి ధన్యవాదాలు, ఆమె కేసును వేగవంతం చేస్తుందని బాధితురాలి వ్యక్తిత్వాన్ని అడుగడుగున నాశనం చెయ్యాలని చూస్తున్నార ని ఆమె పై సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్నార ని మండిపడ్డారు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రితో బాధితురాలు తల్లి కొట్లాట చేస్తాను అని నాతో చెప్పిందని బాధితురాలి ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ నాశనం చేస్తున్నారు అని బాధితురాలు తల్లి ఆవేదన చెందుతుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక అమ్మాయి




ఉంది ఆ బాధ ఎలా ఉంటుందో ఆయనకు తెలుస్తుందని సీతక్క, కొండ సురేఖ ఝూ తో మాట్లాడి బాధితురాల ఫోటోలను సోషల్ మీడియా నుంచి వెంటనే తీసివేసేలా చర్యలు తీసుకోవాలని ప్రధానిమంత్రి మోడీ బందోబస్తు ఉండడంతో కేసు విచారణ చెయ్యలేక పొయ్యాయి అని ఝూ చెప్పేలోపే బండి భగీరథ్ పారిపోయార ని అన్నారు నిందితుడి తండ్రితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీటింగ్ లో పాల్గొన్న తరువాత కేసు గురించి ఇంకేం విచారణ ఉంటుందని బిజెపి నాయకులు బాధిత మహిళను మేజరా, మైనరా చర్చ చెయ్యడం బాధాకరం.అని కల్వకుంట్ల కవిత పార్టీ పెట్టుకున్నప్పుడు తెలంగాణకు అమ్మలా ఉంటానని చెప్పి మర మనిషిగా ఉంటున్నార ని విమర్శించారు తెలంగాణ అమ్మలా ఉండాలని అనుకుంటున్న కవిత , బాధితురాల అమ్మ బాధ ఒకసారి చూడాల ని రేవంత్ రెడ్డి, బిజెపి స్క్రిప్ట్ కవిత చదవి మర మనిషిలా ఉంటున్నార ని ఒక సీనియర్ పోలీస్ అధికారి సలహా వల్లే బండి భగీరథ్ కరీంనగర్ లో భాదితురాలు పై కేసు పెట్టాడ ని యూనివర్సిటీలో బండి భగీరథ్ ఇష్యూ అయినప్పుడే తన తండ్రి భగీరథ్ ను బయటకు పంపించుకోవాల ని పేర్కొన్నారు
బండి సంజయ్ కొడుకు పెంపకంలో తేడా ఉంది పిల్లలు అందరు ఒకటే పెంపకంలో లోపం ఉన్నప్పుడే ఇలాంటివి జరుగుతాయ ని బండి సంజయ్ ను కలవాలి అంటే ముందు బండి భగీరథ్ ను కలవాలి అని కరీంనగర్ ప్రజలే అంటున్నార ని బండి భగీరథ్ కరీంనగర్ లో భాదితురాలు పై పెట్టిన కేసులో సెక్షన్ ఒకలా ఉన్నాయ ని బండి భగీరథ్ పై బాధితురాలు పెట్టిన కేసులో సెక్షన్ 6 , 8 పెట్టకుండా పోలీసులు నిర్లక్ష్యం చేశార ని బాధితురాలు పై సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్న వారి పై చర్యలు తీసుకోవాల ని రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ ప్రజలకు రక్షణ లేద ని రిటైర్డ్ డీజీ ర్యాంక్ పోలీస్ అధికారి భార్యను పట్టపగలే నేపాల్ గ్యాంగ్ హత్య చేసింద ని తెలిపారు బండి సంజయ్ ను ఇబ్బంది పెట్టిన వారిని ఏ ఒక్క వ్యక్తి వదిలి పెట్టను అని అంటున్నాడ ని సీతమ్మ తల్లి కోసం ఆంజనేయుడు లంకను దహనం చేశాడ ని ఆంజనేయుడు పేరు తీసే అర్హత బండి సంజయ్ కు లేద ని బండి సంజయ్ ఎవరిని బయపెట్టిస్తున్నాడు , బాధితురాలను బెదిరిస్తున్నారా, మమ్మల్ని బెదిరిస్తున్నారా. బండి సంజయ్ వ్యాఖ్యలతో బాధితురాలు తల్లి భయపడుతుంద ని అన్నారు దేశం కోసం ధర్మం కోసం పోక్సో కేసుల్లో అత్యధికంగా బిజెపి నేతల పైనే ఎక్కువ.బాధితురాలకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేస్తున్నామని బీ ఆర్ ఎస్ నేతలు బొమ్మెర రామమూర్తి ,ఫయాజ్ తదితరులు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు

# 16వ వార్డు లో.. 50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు

- ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని..



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**
మక్తల్ మున్సిపాలిటీ 16 వార్డు పరిధిలో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు 50 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో స్థానిక శాంతినికేతన్ స్కూల్ నుంచి కర్ని రోడ్డు వరకు దాదాపు 500 మీటర్ల మేర సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో 16 వార్డు అభివృద్ధి కి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. . కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నాగ శివ, మున్సిపల్ ఇంజనీర్ సత్యం గౌడ్, వార్డు కౌన్సిలర్ లు శ్రీమతి సరిత గోవిందరావు, రహీం పటేల్, మంజూరు ఇలాహి, కో ఆప్షన్ మెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్, ఉస్మాముద్దీన్, మార్కెట్ డైరెక్టర్ శాలం, టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, రామ్ నారాయణ, వల్లంపల్లి మధు ,ప్రవీణ్, మహమ్మద్, గఫర్, మహబూబ్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎమ్మెల్యేని కలిసిన టీఎన్జీఓ నూతన కార్యవర్గం...

టీఎన్జీఓ పెద్దపల్లి జిల్లా అన్ని యూనిట్ల ఎన్నికలు జిల్లా ఎన్నికలు జరిగి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వరుసగా నాలుగవ సారి టీఎన్జీఓ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొంకూరి శంకర్ మొదటి సారిగా కార్యదర్శిగా ఎన్నికైన అయిరెడ్డి సందీప్ రెడ్డి వారి నూతన కార్యవర్గంతో సహా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు మన పెద్దపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణా రావు గారిని గురువారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి, పుష్పగుచ్ఛం, ఫలాల బుట్టను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు అనితతో పాటు, స్వప్న, సౌమ్య, శిల్ప, స్వప్న, భాగ్యమ్మ, అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్, మహేందర్ రెడ్డి, రాజశేఖర్, నిశాంత్, రాజిరెడ్డి, శివ, రామచంద్రం, ప్రచేతన్ లు పాల్గొన్నారు.

**కలెక్టర్ ని కలిసిన టీఎన్జీఓ నూతన కార్యవర్గం...**

టీఎన్జీఓ సంఘం, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొంకూరి శంకర్ వారి కార్యదర్శిగా అయిరెడ్డి సందీప్ రెడ్డి వారి నూతన కార్యవర్గంతో సహా గురువారం రోజున జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ శ్రీ కోయ శ్రీహర్ష గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వరుసగా నాలుగవ సారి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొంకూరి శంకర్ గారిని ప్రత్యేకంగా అభినందించి, వారి కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి తో సహా వారి కార్యవర్గాన్ని పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేసి, పలు సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు అనితతో స్వప్న. సౌమ్య, శిల్ప, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, ప్రవీణ్, ప్రకాష్ లు పాల్గొన్నారు. తదుపరి జిల్లా పరిపాలన అధికారి శ్రీ ప్రకాష్ గారిని కలిసి సన్మానించి, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన బొక్క జైపాల్ రెడ్డి

బీబీనగర్ మండల పరిధిలోని గుర్రాల దండి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు ధరావత్ పార్వతి - రమేష్ నాయక్ ల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్,యూత్ వింగ్ నాయకులు జక్కి నరసింహ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్

**పి ఎం జె జ్యువెలరీ షాప్ దోపిడీ కేసులో కరుడుకట్టిన అంతర్ రాష్ట్ర దోపిడీ ముఠాను అరెస్ట్**

క్రైమ్ నెంబర్ 245/2026 ఖ/ సెక్షన్ 310(2), 311, 109 బి ఎన్ ఎస్ సెక్షన్.25(1)(ఖ), 27 ఇండియన్ ఆర్మ్స్ యాక్ట్ పోలీస్ కరీంనగర్-2 టౌన్ఈ ఘటన 03-05-2026 రోజున కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కరీంనగర్ 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పిఎంజె జ్యువెలరీ షాపులో జరిగింది. ఈ దోపిడీలో 161.4 తులాల బంగారు ఆభరణాలు 112 క్యారెట్ల వజ్రాభరణాలు కలిపి మొత్తం రూ.82,02,000 విలువైన ఆభరణాలు దోచుకెళ్లబడింది. ఈ ఘటనలో నలుగురు స్టాఫ్ గాయపడ్డారు.ఈ ఆపరేషన్‌ను ప్రస్తుతం బీహార్ జైలులో ఉన్న



అంతర్రాష్ట్ర గ్యాంగ్ హ్యాండ్లర్ మరియు ది గోల్డెన్ థీఫ్ గా పేరొందిన సుభోద్ సింగ్ ప్రణాళికా బద్ధంగా నిర్వహించాడు.ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ ఏ జగీరా సింగ్‌ను 13-05-2026న సాయంత్రం 4:00 గంటల సమయంలో వెలిచాల ఎక్స్ రోడ్ వద్ద అరెస్ట్ చేశారు.మరో ఇద్దరు నిందితులు రవీష్ కుమార్ ఏ ప్రద్యుమన్ మరియు మెహతాబ్ ఖాన్‌లను బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకుని ట్రాన్సిట్ వారెంట్‌పై తీసుకువచ్చారు.రఘునాథ్ కర్మాకర్ విచారణలో బీహార్ మరియు బెంగాల్ కేంద్రంగా పనిచేస్తున్న అంతర్రాష్ట్ర దోపిడీ ముఠా గురించి కీలక సమాచారం బయటపడింది. ఈ ముఠా బీహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో జ్యువెలరీ షాపులు మరియు బ్యాంకులను లక్ష్యంగా చేసుకుని దోపిడీలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.ది గోల్డెన్ థీఫ్ గా పేరొందిన సుభోద్ సింగ్ నాయకత్వంలో ఈ గ్యాంగ్ ఏర్పడినట్లు విచారణలో తేలింది. ఈ ముఠా ముందస్తుగా రేక్కీ నిర్వహించడం, నేరము చేసిన తరువాత తప్పించుకునే మార్గాలను గుర్తించడం, నకిలీ ఆధార్ కార్డులు, నకిలీ బైక్ నంబర్ ప్లేట్లు ఉపయోగించడం, తప్పుడు పేర్లతో లాడ్జ్‌లలో ఉండడం, ఆధునిక సాంకేతికత వినియోగించడం వంటి పద్ధతులతో ఆయుధాలతో దోపిడీలు నిర్వహించేది.




### కురుప్ప విడుదలకు ముందే ఇబ్బందులు

# చివరి నిముషంలో షోలు రద్దు

తమిళ స్టార్ హీరో సూర్య నటించిన తాజా చిత్రం కరుప్పు విడుదలకు ముందే అనూహ్య ఇబ్బందుల్లో చిక్కుకుంది. దర్శకుడు ఆర్జే బాలాజి తెరకెక్కించిన ఈ సినిమాను తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం మే 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో షోలు రద్దు కావడంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు. షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం నుంచే థియేటర్లలో షోలు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ విడుదలకు ముందు ఆర్థికపరమైన చిక్కులు తలెత్తడంతో మార్నింగ్ షోలు నిలిచిపోయినట్లు సమాచారం. తమిళనాడులో ప్రత్యేక షోలకు అనుమతులు వచ్చినప్పటికీ, అవి కూడా రద్దు కావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న విజయ్ ప్రభుత్వం ఉదయం 9 గంటల స్పెషల్ షోలకు పర్మిషన్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత కూడా ఒక్క షో పడకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. బుక్‌మైషోలో ఉదయం ఆటలకు సంబంధించిన బుకింగ్స్ కనిపించకపోవడంతో పాటు, తెలుగు రాష్ట్రాల్లో కూడా పలు థియేటర్లలో మార్నింగ్ షోలు క్యాన్సిల్ అయ్యాయి. మ్యాట్నీ షోల బుకింగ్స్ కూడా రద్దు చేసినట్లు సమాచారం. ఓవర్సీస్‌లో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. అమెరికాలో ప్రీమియర్ షోలు నిలిపివేయడంతో పాటు, వీకెండ్ బుకింగ్స్‌పై కూడా అనిశ్చితి నెలకొంది. దీంతో సినిమా రిలీజ్‌పై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ పరిణామాలపై నిర్మాత ఎస్ఆర్ ప్రభు సోషల్ మీడియాలో స్పందించారు. 'అనివార్య కారణాల వల్ల ఉదయం 9 గంటల ప్రదర్శనలు రద్దు చేయబడ్డాయి. అందరికీ మా హృదయపూర్వక క్షమాపణలు' అంటూ ట్వీట్ చేశారు. అయితే తదుపరి షోలు ఎప్పుడు ప్రారంభమవుతాయన్న విషయంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ సినిమాకు సంబంధించి నిర్మాతల పాత బకాయిలే ప్రస్తుతం సమస్యలకు కారణమయ్యాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

# వాళ్లందరూ మనింట్లో అద్దాలు లేవనుకుంటారేమో : టబు



సినీ పరిశ్రమలోని నటీమణుల వయసుపై సమాజం అనవసరంగా ఎక్కువ దృష్టిపెడుతోందని ప్రముఖ నటి టబు అన్నారు. మహిళలు సాధిస్తోన్న విజయాల కంటే ఏజ్ గురించే ఎక్కువగా మాట్లాడుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. వయసు పెరుగుతున్న విషయాన్ని ఎలాంటి మొహమాటం లేకుండా అమ్మాయిలు అంగీకరిస్తుంటే.. బయట ప్రపంచం మాత్రం దాని గురించి ఎక్కువగా చర్చిస్తోందన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయంపై స్పందించారు.

"మీ వయసుపై మీకన్నా ఇతరులకే ఎక్కువ ఆందోళన ఉంటుంది. ఇంట్లో అద్దం లేనట్లుగా వచ్చి మీకు చూపించాలని చూస్తారు. వయసు పెరగడం ఒక్క రోజులో జరిగే మార్పు కాదని మనకు అర్థం అవుతూనే ఉంటుంది. ఈరోజు 20 ఏళ్ల వయసులో నిద్రపోతే రేపటికి అది 45 ఏళ్ల వయసుకు చేరదు కదా" అని అన్నారు. ముఖ్యంగా సినీ రంగంలో హీరోయిన్‌ల వయసుపై అధిక విమర్శలు రావడం బాధాకరమని టబు అభిప్రాయపడ్డారు.

ఇక సినిమాలను తిరస్కరించే విషయంలో కూడా తాను ఎప్పుడూ నిజాయతీగా ఉంటానని టబు తెలిపారు. "సినిమా చేయకూడదనుకుంటే అసలు కారణం చెప్పొద్దు. డేట్స్ లేవని చెప్పి వెళ్లిపోమని చాలామంది నాకు సలహా ఇచ్చారు. కానీ నాకు స్క్రిప్ట్ నచ్చకపోతే నచ్చలేదనే చెప్పేస్తా" అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె నటించిన 'భూత్ బంగ్లా' ఆదరణ సొంతం చేసుకుంటోంది. విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'స్లమ్ డాగ్'లో టబు నటిస్తున్నారు. దీనితో పాటు నాగార్జున 100వ చిత్రంలోనూ ఆమె కీలక పాత్రలో కనిపించనున్నారు.

# కేడీ ట్రైలర్ విడుదల





ధ్రువ్ సర్జా హీరోగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కేడీ: ది డెవిల్' మే 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజయ్ దత్ కీలకపాత్రలో నటించారు. తాజాగా దీని తెలుగు ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'ఇది అంతం కాదు.. ఆరంభం' అని ధ్రువ్ తన డైలాగులతో ఆకట్టుకుంటున్నారు. ఈ సినిమాలోని ఓ పాట పలు వివాదాలకు కారణమైన విషయం తెలిసిందే. దాన్ని అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ తొలగించారు. దీంతో తెలుగులో ఆ పాటను ఉంచుతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

# కేన్స్‌లో అలియా హొయలు



సినిమాల్లో తనదైన నటనతో ఆకట్టుకుంటూనే.. అవకాశం వచ్చిన ప్రతిసారి పలు అంతర్జాతీయ వేడుకలలో తళుక్కున మెరుస్తుంటుంది బాలీవుడ్ అందాల తార అలియా భట్. ఇప్పుడామె మరోసారి ప్రతిష్ఠాత్మక కేన్స్ చిత్రోత్సవాలకి హాజరై తన స్టైలిష్ లుక్‌తో ఆకట్టుకుంది. ఇటీవలే ప్రారంభమైన ఈ వేడుకల్లో పింక్ షేడ్‌లోని గౌను ధరించి రెడ్‌కార్పెట్ హొయలొలికించిందీ తార. ఈ సందర్భంగా అలియా భారతీయ బాక్సాఫీస్ వద్ద కేవలం పురుష ఆడియన్స్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకొని సినిమాలు తీయడాన్ని ప్రశ్నించింది. "ప్రపంచవ్యాప్తంగా 'బార్బీ' లాంటి మహిళా ప్రాధాన్య చిత్రాలు భారీ విజయాన్ని సాధిస్తున్నాయి. కానీ భారత్‌లో మాత్రం ఎప్పుడూ హీరో ప్రాధాన్యం కలిగిన చిత్రాలే ఎక్కువగా తీస్తున్నారు. 75శాతం సినిమాలు మాస్ ఆడియన్స్‌ను దృష్టిలో పెట్టుకొని రూపొందిస్తున్నారు. మరి మహిళా ప్రేక్షకుల సంగతేంటి? వారికి కావాల్సిన సినిమాలు ఎవరు తీస్తారు? నేను హీరో ప్రధానంగా సాగే యాక్షన్ సినిమాలు తీయొద్దని చెప్పడం లేదు. కానీ సినిమాలు ఒక వర్గం కోసం మాత్రమే కాదని.. అందరి కోసం రూపొందించాల్సిన అవసరం ఉందని చెబుతున్నా. సినిమాల్లో ప్రధాన పాత్రలో హీరో నటిస్తున్నారా? లేక హీరోయిన్ నటిస్తుందా? అనేది ప్రేక్షకులు చూడరు. వాళ్లు కథను మాత్రమే చూస్తారు. భవిష్యత్తులో మహిళా ప్రధాన పాత్రలతో మరిన్ని థియేట్రికల్ చిత్రాలు రావాలని ఆశిస్తున్నాన"ని చెప్పుకొచ్చింది అలియా.

# మైసా కోసం రష్మిక ప్రత్యేక ట్రైనింగ్



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా 'మైసా'పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. 'మైసా' సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు. అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అయిన 'పాళమ్ పూరీ'ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న కొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక 'మైసా' సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రష్మిక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైన సందర్భంగా యూనిట్ సభ్యులతో కలిసి తీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక.. 'ఇంత కష్టపడి పనిచేసిన నా టీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం' అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17 18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com